తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, జూన్ 18, 2025 | సంపుటి-1 సంచిక-188 పేజీలు-12

The Largest Readers Local Digital Daily



తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, జూన్ 18, 2025

The Largest Readers Local Digital Daily



తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జూన్ 18, 2025
The Largest Readers Local Digital Daily

## జిల్లాలో ఎంతో నేర్చుకున్నా..

- సంగారెడ్డి కలెక్టర్ గా 17 నెలలు బాధ్యతగా విధులు నిర్వర్తించా
- ప్రజలు, అధికారులు, ఉద్యోగుల సహకారం మరువలేనిది
- సంగారెడ్డి జిల్లాతో ఏర్పడిన అనుబంధం మరువలేనిది
- తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎండీ క్రాంతి

4






# బీసీ బిల్లు అమలు చేయాలి

వివరాలు 3 లో

### బీసీ డిక్లరేషన్‌కు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

- 42 శాతం బీసీ రిజర్వేషన్, 33 శాతం మహిళా ఉపకోటను అమలు చేయాలి
- గ్రామ పంచాయతీల్లో కులగణన డేటా పెట్టాలి
- బిల్లు ఆమోదించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్
- కేంద్రం బిల్లు ఆమోదించాకే స్థానిక సంస్థల ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్లకై.. జులై 17న రైల్ రోకో
- బీసీ డిక్లరేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



బీసీలకు రాజ్యాంగ పరంగా సరైన న్యాయం జరగాలంటే మరో తెలంగాణ ఉద్యమం లాంటి బీసీ ఉద్యమం జరగాలని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో జాగృతి, యునైటెడ్ పూలేఫ్రంట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి కులగణనలో ఇతర కులాల సంఖ్యను ఎక్కువ చూపి బీసీల సంఖ్య తక్కువ చూపి మోసం చేసిందన్నారు. తూతూ మంత్రంగా అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించి కేంద్రంకు పంపి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా బీసీ బిల్లు పెండింగ్ లోనే ఉందని.. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న స్థానిక ఎంపీ రఘునందన్ రావు ఒక్కనాడు కూడా బీసీ బిల్లుపై పార్లమెంట్ లో నోరు విప్పలేదన్నారు. బీసీ సత్తా చాటాలంటే కేంద్రంపై ఒత్తిడి పెంచి వచ్చే నెల జులై 17న రాష్ట్రం నుండి వెళ్లే రైల్లను ఆపాలని పిలుపునిచ్చారు. నేటి నుండి 30 రోజుల పాటు బీసీ కుల సంఘాలతో చర్చించి ఉద్యమానికి శ్రీకారం చుడుదామన్నారు.

-మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

## ఫోన్ ట్యాపింగ్ వల్లే నష్టపోయాం

- పలుచోట్ల మా పార్టీ ఓటమిపాలుకు కారణం అదే..
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్

2





2

## హౌసింగ్ డీఈ ఎంక్వయిరీ

- అర్హులకు పక్కా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం
- సిరి కథనానికి స్పందన

సిరి ఎఫెక్ట్

### ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇళ్లు!

- పేదలకు అందని గూడు
- ఏళ్ళ తరబడి ప్లాస్టిక్ టాపర్ల కిందనే బతుకులు
- గత ప్రభుత్వంలో మోసపోయాం..మళ్ళీ అదే తంతు
- గల్లీ లీడర్ల పెత్తనమే మాకు శాపమా ?
- ఎమ్మెల్యే మాట ఇచ్చినా..లిస్టులో పేరు గల్లంతు
- కలెక్టర్‌కు విన్నవించిన సత్తెమ్మ కన్నీటి వ్యథ

2



## బొంతపల్లి రోడ్లపై మురుగు.. పరుగు..

### అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

- మురికి నీటి నిలువతో దుర్గంధం
- గుంతలుగా మారిన రోడ్లు
- మిషన్ భగీరథ పైపులైన్లకు మరమ్మతులు చేయాలంటున్న బొంతపల్లి గ్రామస్తులు
- అధికారులపై స్థానికుల ఆగ్రహం
- వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు

5





# ఫోన్ ట్యాపింగ్ వల్లే నష్టపోయాం

- పలుచోట్ల మా పార్టీ ఓటమిపాలుకు కారణం అదే..
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి కుమార్
- సిట్ అధికారులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ వాగ్మూలం

**అమీన్ పూర్, జూన్17 (సిరిన్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వీరు ముగ్గురు సిట్ అధికారులకు సాక్ష్యాలతో సహా వాంగ్మూలం సమర్పించారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ కార్యకర్తల హడావుడి నెలకొన్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ కారణంగా కాంగ్రెస్ పార్టీ చాలా చోట్ల ఓటమి పాలయ్యిందన్నారు. ఎన్నికల ముందు కావాలనే తమ ఫోన్లు ట్యాప్ చేశారని, మేము ఎక్కడికి వెళ్తున్నామని సమాచారం ముందుగానే తెలుసుకొని మా కార్లను ఆపివేసేవారని, తనిఖీలు చేసేవారని పేర్కొన్నారు. తాము ఎక్కడికి వెళ్తున్న ఏ కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలుసుకుని ముందుగానే తమను హౌస్ అరెస్ట్ చేశారన్నారు. చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్‌లు ట్యాప్ చేయడం హేయమైన చర్య అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్, కేటీఆర్, అప్పటి చీఫ్ సెక్రెటరీ, ప్రభాకర్ రావుతో కలిసి 600 మంది ఫోన్‌లు ట్యాప్ చేశారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# హౌసింగ్ డీఈ ఎంక్వయిరీ

- అర్హులకు పక్కా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం
- సిరి కథనానికి స్పందన

సిరి ఎఫెక్ట్

**మెదక్ ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్):** ఎట్టకేలకు అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ మళ్ళీ మొదలు పెట్టారు. మంగళవారం నాడు సిరి పత్రికలో ప్రచురితమైన ఉన్నోళ్ళకే ఇందిరమ్మ ఇళ్ళు శీర్షికకు హౌసింగ్ అధికారులలో చలనం రేపింది. మంగళవారం నాడు హవెళి ఘనపూర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి వెళ్లిన అధికారులు ఇందిరమ్మ ఇళ్ల అబ్దిదారుల ఎంపికలో మరోమారు అర్హుల జాబితాను పరిశీలించి పూరి గుడిసెలో నివసిస్తున్న వారి వివరాలు, వారికి మొదటి లిస్ట్ లో పేరు ఎందుకు రాలేదనే విషయంలో ఎంక్వయిరీ చేసారు. అందులో భాగంగానే సత్తెమ్మను కలిసి తప్పకుండా ఇళ్ళు వచ్చే విధంగా చర్యలు తీసుంటామని చెప్పినట్లు బాధితురాలు సత్తెమ్మ తెలిపారు.


ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇళ్లు!

- పేదలకు అందని గూడు
- ఏళ్ళ తరబడి ప్లాస్టిక్ టాపర్ల కిందనే బతుకులు
- గత ప్రభుత్వంలో మోసపోయాం..మళ్ళీ అదే తంతు
- గల్లీ లీడర్ల పెత్తనమే మాకు శాపమా ?
- ఎమ్మెల్యే మాట ఇచ్చినా..లిస్టులో పేరు గల్లంతు
- కలెక్టర్‌కు విన్నవించిన సత్తెమ్మ కన్నీటి వ్యథ

2





# మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం

- స్థానికులను పర్మినెంట్ చేయాలి
- ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**హత్నూర, జూన్ 17 (సిరి న్యూస్):** ఎలక్షన్లు వచ్చినప్పుడు మీ రాజకీయం మీరు చెయ్యండి.. మా రాజకీయం మేము చేస్తాం అని ఎంపీ రాఘునందన్ రావు అన్నారు. హత్నూర మండ లం బోర్పట్ల గ్రామంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు వేసేటప్పుడు ఎవరికి వేస్తే వాడే గెలుస్తాడు. బోర్పట్ల నుండి 80 మందికి పౌరుగూరి వారిగా చేశారు. మీరు జై తెలంగాణ అన్నప్పుడు మేము జై తెలంగాణ అని దౌల్తాబాద్ చౌరస్తాలో సీనియర్ నాయకుడుతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి నిర్మించాను. మీరంతా అధికారం వచ్చినాక వచ్చి జై తెలం గాణ అని కంపెనీలలో పైసలు తెచ్చుకుంటున్నారు. ఊరి పెద్ద మనుషులు స్థానికులకు కంపెనీలలో పరిమిట్ చేయకుండా వారి అవసరాల కోసం నెలనెలా వసూలు చేసుకున్నారు నాయ కులు. కంపెనీ యజమాన్యం గేటు వద్దకు వచ్చి 80 మందికి పర్మినెంట్ చేపిస్తా, వచ్చే ఎన్నికల్లో గీత గీసి చెప్తాం అన్నారు. నర్సాపూర్ అసెంబ్లీలో కూడా కాషాయం జెండా ఎగురవేస్తాం, మా నాయకుడు మోదీని చూస్తే ప్రపంచమంతా దండం పెడుతుంది. ఈ దేశంలో మాకు 22 మంది ముఖ్య మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ కు ముగ్గురు ఉన్నారు. ఒక్క ముఖ్యమంత్రిని భయపట్టడానికి బీజేపీ ఉత్తగా లేదు. సంస్కారం ఉంటే తిరిగి నమస్కారం పెట్టండి. మా కార్యకర్తల మీద, యువకులను మీరు ముట్ట లేరు. మేము దౌర్జన్యానికి దిగుతే మమ్మల్ని ఆపే శక్తి భూమి మీద ఉన్న ఎవరితోని కాదు, మేము రాముని వారసులం, రాముని భక్తులం అన్నాడు. నాయకులారా కంపెనీలో పైసలు తెచ్చుకోండి, చెరువులలో కాలుష్యం పంపియండి, సర్పంచులు అవ్వండి, ఊరివారు ఆలోచించండి కంపెనీ వల్ల కాలుష్యం ఎంత అయింది. బంగ్లాలు ఎవరు కట్టుకున్నారు, ఎవరి లారీలు కంపెనీలలో నడుస్తున్నాయి, ఎవరు నీళ్లు అమ్ముకుంటున్నారనీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్ , మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ ,రాధా మల్లేష్ గౌడ్ , ఎర్ర సతీష్ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మద్యం సేవించి వాహనం నడపొద్దు

- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట, సిరి న్యూస్ : గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. ఇందులో 08 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు. వీరు మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. విచారణ చేసి 10 మందికి కలసి రూ.17,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడిన నిందితుడు మిట్టపల్లి గ్రామానికి చెందిన చింతల ప్రభువు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.






# బీసీ బిల్లు అమలు చేయాలి

## బీసీ డిక్లరేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

- 42 శాతం బీసీ రిజర్వేషన్, 33 శాతం మహిళా ఉపకోటను అమలు చేయాలి
- గ్రామ పంచాయతీల్లో కులగణన డేటా పెట్టాలి
- తూతూ మంత్రంగా బిల్లు ఆమోదించి కాంగ్రెస్ చేతులు దులుపుకుంది
- కేంద్రం బిల్లు ఆమోదం అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్లకై.. జులై 17న రైల్ రోకో
- బీసీలు ఉద్యోగ, రాజకీయ పరంగా నష్టపోతున్నారు
- బీసీ డిక్లరేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**మెదక్ ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి కులగణనలో ఇతర కులాల సంఖ్యను ఎక్కువ చూపి బీసీల సంఖ్య తక్కువ చూపి మోసం చేసిందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో జాగృతి, యునైటెడ్ పూలేఫ్రంట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....బీసీలకు రాజ్యాంగ పరంగా సరైన న్యాయం జరగాలంటే మరో తెలంగాణ ఉద్యమం లాంటి బీసీ ఉద్యమం జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు తూతూ మంత్రంగా అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోగా అక్కడ ఇంకా పెండింగ్ లోనే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న స్థానిక ఎంపీ రఘునందన్ రావు ఒక్కనాడు కూడా బీసీ బిల్లుపై పార్లమెంట్ లో నోరు విప్పలేదని విమర్శించారు. బీసీ సత్తా చాటాలంటే కేంద్రంపై ఒత్తిడి పెంచి వచ్చే నెల జులై 17న రాష్ట్రం నుండి వెళ్లే రైళ్లను ఆపాలని పిలుపునిచ్చారు. నేటి నుండి 30 రోజుల పాటు బీసీ కుల సంఘాలతో చర్చించి ఉద్యమానికి శ్రీకారం చుడుదామని పిలుపునిచ్చారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి..

కామారెడ్డి బీసీ బిల్లు రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి 33 శాతం మహిళల ఉపకోట ఉండే విధంగా బిల్లు తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాల్లో బీసీలు చైతన్యం కావాలని తద్వారా సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, ఎమ్మెల్యే, ఎంపీ స్థాయికి ఎదగాలని సూచించారు. తాము నిర్వహించిన ఈ సమావేశం రాజకీయ వేదిక కాదని మానవ హక్కుల వేదిక అని స్పష్టం చేశారు. బీసీలు గళం వినిపించకపోతే భవిష్యత్తులో తీరని నష్టం జరుగుతుందన్నారు. జాగృతి సకాలంలో స్పందించినందుకే ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించిందని అన్నారు. యస్సీ, ఎస్టీ లకు రాజ్యంగ పరంగా హక్కులు ఉన్నాయని కేవలం బీసీలు మాత్రమే నష్టపోయి ఉద్యోగ, రాజకీయ పరంగా ఎదుగాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే గ్రామ గ్రామాన చేసిన డేటా పంచాయతీ కార్యాలయాల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు వచ్చే వరకు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఆపుతామని హెచ్చరించారు. నేడు తలపెట్టిన ఈ నిరసనతో ప్రభుత్వం మన గుమ్మం ముందుకు రావాలని ఆశభావం వ్యక్తం చేశారు. బీసీల హక్కుల సాధన కొరకు ఢిల్లీలో ఉన్న నాయకులకు తెలంగాణ పౌరుషం చూపాలని, ఢిల్లీకి సెగ తగిలేలా జులై 17న ఎట్టి పరస్థితిలోనైనా రైలు రోకో నిర్వహిస్తామని మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూపీఎఫ్ స్టేట్ కన్వీనర్ బొల్లా శివ శంకర్, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, నాయకులు సంపత్ గౌడ్, ఈగ సంతోష్, నరేందర్ యాదవ్, లింగం, ఆనంద్, లలిత యాదవ్, మహేందర్ ముధిరాజ్, శ్రీకాంత్, రాధాకృష్ణ, తేజ, యూపీఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, కో కన్వీనర్లు కొట్టాల యాదగిరి, విజయేంద్ర సాగర, కుమారస్వామి, గోపు సదానందం, కార్మిక సంఘం నాయకుడు ఎల్. రూప్ సింగ్ తో పాటు సిద్దిపేట, సంగారెడ్డి మెదక్ జిల్లా బీసీ కులాల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# జిల్లాలో ఎంతో నేర్చుకున్నా..



- సంగారెడ్డి కలెక్టర్ గా పని చేసిన కాలం తన సర్వీసులో ఎంతో కీలకం
- 17 నెలలు బాధ్యతగా విధులు నిర్వర్తించాం
- ప్రజలు, అధికారులు, ఉద్యోగుల సహకారం మరువలేనిది
- ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లాలో సమర్థవంతంగా అమలు చేశాం
- సంగారెడ్డి జిల్లాతో ఏర్పడిన అనుబంధం మరువలేనిది
- తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎండీ క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా తను పనిచేసిన 17 నెల కాలం లో జిల్లా ప్రజలు అధికారులు ఉద్యోగుల సహకారం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎండి క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా కలెక్టర్గా 17 నెలపాటు పనిచేసే ఇటీవల పదోన్నతి పై వెళ్లిన క్రాంతి వల్లూరుకు ఉద్యోగుల సంఘాల నాయకులు కలెక్టరేట్ సిబ్బంది ఆత్మీయ సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘం, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం హాజరయ్యారు. ఈ సందర్భంగా టూరిజం ఎండి క్రాంతి వల్లూరు మాట్లాడారు. తన సర్వీసులో సంగారెడ్డి జిల్లాలో పనిచేసిన 17 నెలల కాలం మరువలేనిది అన్నారు. ఎన్నో సంతోషకరమైన అనుభవాలతో జిల్లా నుండి వెళ్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు ఉద్యోగుల సహకారంతో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారుల సహకారంతో జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోషల్ ఎకనామిక్ సర్వే, ప్రజా పాలన కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లాంటి పథకాలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు ఇందుకు సహకరించిన ఉద్యోగులకు, జిల్లా అధికారులకు ఈ సందర్భంగా క్రాంతి వల్లూరు కృతజ్ఞతలు తెలిపారు. తన సర్వీసులో సంగారెడ్డి జిల్లాను జిల్లా ప్రజలను మరువలేను అన్నారు. పెద్ద జిల్లా అయినప్పటికీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం పథకాల అమలులో రాష్ట్రస్థాయిలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి తనకు సహకరించిన ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వరి ధాన్యం సేకరణలో, భూముల సర్వే లో తలెత్తిన సమస్యలను జిల్లా అధికారుల సహకారంతో సమర్థవంతంగా పరిష్కరించినట్లు క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, సిబ్బంది,పాత్రికేయ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






గుమ్మడిదల మండల పరిధిలో గల బొంతపల్లి గ్రామంలో మురికి కాలువలు ప్రజలకు నరకయాతనను మిగులుస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న జన సంఖ్యకు అనుగుణంగా డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి చెందక పోవడంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో మురిగిన నీరు రోడ్లపైకి రావడం వల్ల ఈగలు దోమలు క్రిమి కీటకాలు జమవడం సర్వసాధారణమైంది. కొన్నిచోట్ల నిత్యం నిల్వ ఉండే మురికి నీటి కారణంగా దోమలు విపరీతంగా ఉన్నాయి. ఫలితంగా ప్రజలు మలేరియా డెంగ్యూ వైరల్ జ్వరాల బారిన పడుతున్నారు.

- గుమ్మడిదల రూరల్, (సిరి న్యూస్)



# బొంతపల్లి రోడ్లపై మురుగు..పరుగు..

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

### మిషన్ భగీరథ పైపులైన్లకు మరమ్మతులు చేయాలి

పలుమార్లు గ్రామస్తులు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. పైప్ లైన్ మరమ్మతులు చేస్తామని చెప్పినవారు వాస్తవంగా సైట్‌కి రాకుండా కాలయాపన చేస్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు రావడం లేదని. పైపులు లీకేజి వల్ల తాగునీరు వృథా అవుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే లీకేజీలను నివారించి సరిగ్గా నీటిని సరఫరా కు సంబంధించిన ఇంజనీర్లు గ్రామాన్ని సందర్శించి మౌలిక సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాన్ని చూపాలని గ్రామస్తులు కోరారు.

- మురికి నీటి నిలువతో దుర్గంధం
- గుంతలుగా మారిన రోడ్లు
- రెండు గ్రామాల మధ్య మురికి నీటి సమస్య
- మిషన్ భగీరథ పైపులైన్లకు మరమ్మతులు చేయాలి
- వెంటనే చర్యలు తీసుకోవాలంటున్న బొంతపల్లి గ్రామస్తులు
- అధికారులపై స్థానికుల ఆగ్రహం
- వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు

వర్షాలు పడిన ప్రతీసారీ ప్రదాన రోడ్లు మురికి గుంతలుగా మారి వాహనదారులకు పాఠశాలకు వేల్లె విద్యార్థులకు స్థానిక ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలుగు తోంది చిన్న పిల్లలను బడికి పంపడానికి సైతం భయంగా ఉంది. అడుగు పేడితే చాలు మురుగు నీటితడిలో నడవాల్సిందే విపరీతమైన దుర్వాసనలకు తట్టుకోవలసి వస్తుంది అని బాధితులు వాపోతున్నారు. పాఠశాలల దగ్గర కూడా డ్రైనేజ్ సమస్య అధికంగా ఉండటంతో పిల్లలు ఆనారోగ్య సమస్యలకు గురవుతున్నారు.

### రెండు గ్రామాల మధ్య మురికి నీటి సమస్య

బొంతపల్లి గ్రామ ప్రధాన రహదారి అంబేద్కర్ చౌరస్తా వద్ద మురుగు నీటి ప్రవాహం రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. మురుగు నీరు తమ గ్రామానికి ప్రవహించ కుండా చూడాలంటూ దోమడుగు గ్రామస్తులు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల మధ్య ఉన్న పొలిమేర వద్ద మురుగు కాలువ నుంచి వచ్చే నీరు దోమడుగు భూములవైపు వదలకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీంతో బొంతపల్లి గ్రామస్థులు తమ గ్రామంలో మురుగునీటి నిక్షేపానికి అనుకూలమైన స్థలాలు  లేక పోవటంతో సమస్య మరింత జటిల మవుతుందని అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాల సరిహద్దుల్లో జరిగిన వాగ్వివాదం ఉత్కంఠ భరితంగా మారింది.

### – అధికారులపై స్థానికుల ఆగ్రహం

రెండు గ్రామాల పెద్దలు నాయకుల మధ్య సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారుల చోరవ తీసుకోని గ్రామ స్థాయిలో చర్చలు జరిపి స్పష్టమైన పరిష్కార మార్గాన్ని చూపాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరారు. మిషన్ భగీరథ



పైప్ లైన్ లీకేజీలు పట్టించుకోని అధికారులు, బొంతపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద ఏర్పాటు చేసిన నీటి సరఫరా పైప్ లైన్లు వరుసగా లీక్ అవుతున్నాయి. ఫలితంగా గ్రామ ప్రజలు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గోదావరి నీటిని అందించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన పథకం ఊహించని అవస్థలతో ప్రజలకు కలవరం కలిగిస్తోంది. గ్రామంలోని రోడ్ల మార్గంలో వెళ్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్లు పలుచోట్ల లీక్ అవుతుండటంతో దారులు తడిసి ముద్ద వుతున్నాయి. ఇటుకలు మట్టి మురుగు కలిసి రోడ్డును జారుడు బండలుగా మారుస్తున్నాయి. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.



# మాజీ ఎమ్మెల్యే మధన్‌రెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శివంపేట్ జూన్ 17 (సిరి న్యూస్) :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కోటర్సలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని యోగ క్షేమాలు మరియు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డిని ఘనంగా శాలువతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ సన్మానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచిసుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బండారి గంగాధర్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్, జంగం వెంకటేష్, ఉషగోని శంకర్, కమలాపూల్ సింగ్, తదితరులు కలిశారు.

# ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

**శివంపేట్ జూన్ 17 ( సిరి న్యూస్) :** శివంపేట్ మండల కేంద్రంలోని పెద్ద గొట్టు ముక్కల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మొన్న జరిగిన ఆపరేషన్ సింధూరులో పాల్గొని బుధవారం సొంత గ్రామమైన పెద్ద గొట్టిముక్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ లో వారికి ఘనంగా స్వాగతం చెప్పి శాలువతో సన్మానించడం జరిగింది . అనంతరం ఆపరేషన్ సింధూర్ లో చనిపోయిన అమర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగును విస్తరించాలి

- జిల్లాలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టిన జిల్లా కలెక్టర్




**సిద్దిపేట జిల్లా, జూన్ 17 (సిరి న్యూస్) :** జిల్లాలో విరివిగా ఆయిల్ పంప్ సాగును చేపట్టాలని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి కోరారు. ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం కొండపాక మండలం బంధారం గ్రామంలోని రైతు పొలంలో జిల్లా కలెక్టర్ కె. హైమవతి ఆయిల్ పామ్ మొక్కను నాటడం జరిగింది. బందారంలో రైతు నర్రా జైపాల్ రెడ్డి పొలంలోని పది ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మన జిల్లాల్లో ఇప్పటికే పన్నెండు వేల మూడు వందల ఎకరాల పై చిలుకు ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని, దాదాపు పన్నెండు టన్నుల ఆయిల్ పామ్ గెలలను ఉత్పత్తి చేయటం జరిగిందన్నారు. ప్రతీ పదిహేను నుండి ఇరవై రోజులకీ ఒకసారి ఆయిల్ పామ్ పంటను కోయటం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆయిల్ పామ్ మొక్కలని సాగు చేసేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు శాఖ అధికారిణి సువర్ణ,ఆయిల్ ఫెడ్ మేనేజర్ భాస్కరరెడ్డి,కొండపాక డివిజన్ వ్యవసాయ అధికారి బాబు,మండల ఉద్యాన అధికారిణి కౌసల్య,మండల వ్యవసాయ అధికారి శివరామ్,ఉద్యాన శాఖ అధికారులు బాలాజి,రమేష్, మౌనిక,ఏఈఓ ప్రనుషా,ఫీల్డ్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# దాడి చేసిన వారిపై చర్యలేవి..?

- వారిని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం
- ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రవణ్ రాజ్




**సిద్దిపేట జిల్లా, జూన్ 17 (సిరి న్యూస్):** ఏబీవీపీ విద్యార్థి నాయకుడు ఆదిత్య పై దుండగులు దాడి చేస్తే ఇంతవరకు ప్రభుత్వం వారిని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రవణ్ బి రాజ్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్ బి రాజ్ మాట్లాడుతూ నిత్యం విద్యారంగ సమస్యలపై, దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేసే ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పై రాజ్యాంగ వ్యతిరేక గూండాలు దాడి చేయడం బాధాకరమని,రాజ్యాంగ వ్యతిరేక శక్తుల చర్యలను ప్రశ్నించినందుకు ఆయన పైన పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేయడం దారుణమన్నారు. ఈరోజు కార్యకర్తలకు ఎబివిపి రాష్ట్ర శాఖ అండగా ఉంటుందని,వెంటనే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని, దాడి జరిగి,మూడురోజుల అయినప్పటికీ నిందితులు దొరకకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు,రాష్ట్ర కార్యసమితి సభ్యుడు వివేక్, రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ పవన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫణీంద్ర,నగర కార్యదర్శులు పర్షరామ్,చరణ్,రాజ్, రాకేష్ ,రాహుల్, వసంత్, రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

- ప్రొబిషనరీ ఎస్ఐలకు విధుల గురించి దిశా నిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్ అనురాధ



**సిద్దిపేట జిల్లా, జూన్ 17 (సిరి న్యూస్) :** పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణ కలిగి ఉండాలని పోలీస్ కమిషనర్ అనురాధ కోరారు. పలు పోలీస్ స్టేషన్లో శిక్షణ పొందుతున్న ప్రొబిషనరీ ఎస్ఐలకు రాబోవు రోజులలో నిర్వహించే విధుల గురించి దిశా నిర్దేశం చేశారు. గత కొన్ని నెలల నుండి పోలీస్ స్టేషన్లో నేర్చుకున్న విధుల గురించి, పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ఒక రోల్ మోడల్ గా ఉండాలని సూచించారు. నూతన టెక్నాలజీని అందుపుచ్చుకోవాలని, రాబోవు రోజులలో టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుందన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే అక్కడనే గ్రామాలలో పరిష్కరించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐలు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేట్ రోడ్డులో ట్రాఫిక్ తిప్పలు



- కోర్టు కేసులో ఉన్న స్థలాలలో అక్రమ వ్యాపార సముదాయాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ చిరు వ్యాపారస్తులను మోసం చేస్తూ లక్షల దండుకుంటున్న దళారులు

**అమీన్ పూర్ జూన్17 (సిరిన్యూస్)** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రెగూడెం చౌరస్తా నుండి కిష్టారెడ్డిపేట వరకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఇష్టారీతిగా వెలుస్తున్న దుకాణాలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. దళారులకు రూ. 10 వేల నుంచి 20 వేల వరకు కిరాయిలు చెల్లిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున షెడ్లను ఏర్పాటు చేస్తూ వ్యాపారాలు చేయడంతో తలెత్తిన ట్రాఫిక్ సమస్య. ఐలాపూర్ గ్రామ కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరిపిన సమయంలో రోడ్డుకిరువైపుల అక్రమంగా ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయలను సైతం కూల్చివేసి రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు, ఇప్పుడు అదే స్థలాల్లో కొందరు దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములలో భారీ షెడ్లు నిర్మాణం చేసి వ్యాపారస్తులకు దుకాణ ప్రాంగణాలను అద్దెకు ఇచ్చి అనేక రకాల వ్యాపారాలు చేస్తున్నారు. వీరి నుండి ప్రభుత్వానికి రూపాయి ఆదాయం లేకపోవడంతో పాటు కొంతమంది బడాబాబులు దళారుల జేబులు నింపుతూ లక్షలల్లో ఆదాయాలు పొందుతున్నారు. ఇటు నాలా కన్వర్షన్ కోసం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా అటు మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, రూపాయి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ లక్షల ఆదాయాన్ని గడిస్తున్న వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని గతంలోనూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసినా ఫలితం లేదు. సామాన్య మానవుడు చిన్న గుడిసె వేసుకుంటే అనుమతి లేదని కూల్చివేసే మునిసిపల్ అధికారులు భారీ ఎత్తున షెడ్లు వేసి వ్యాపారాలు చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పలువురు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేంటని అనుమానిస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ మునిసిపల్ పోలీస్ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టి ఓఆర్ఆర్ కనెక్టివిటీ రోడ్డును ట్రాఫిక్ రహిత రోడ్డుగా మార్చాలని కోరుకుంటున్నారు.



## రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు పరిష్కారం

**పెద్దశంకరంపేట, జూన్ 17 (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సుల వల్ల రైతుల భూ సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. పెద్దశంకరంపేట మండలం బూరుగుపల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో తహశీల్దార్ మాట్లాడారు. భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. జనార్ధన్, సత్య నారాయణ, పెరమండ్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో రైతులకు భూ సమస్యల పరిష్కారం

**వట్ పల్లి జూన్ 17 (సిరి న్యూస్) :** వట్ పల్లి మండలం కేరూర్ గ్రామంలో ఉప తాసిల్దార్ చంద్రశేఖర్ భూ భారతి రెవెన్యు సదస్సులో భాగంగా రైతుల వద్ద నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా కూడా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూభారతి ద్వారా రైతులకు ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా ఈ చట్టం పనిచేస్తుంది అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ పాపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ వినోద్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- మొక్కలు నాటిన ఎంపీ రఘునందన్ రావు
- ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి



**జిన్నారం, జూన్ 17 (సిరి న్యూస్):** జిన్నారం మండల మాదారం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలంటూ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి మంగళవారం మాదారం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో పర్యావరణం బాగుంటేనే దేశం బాగుంటుందని భవిష్యత్ తరాలకు పచ్చదనం స్వచ్ఛమైన వాతావరణం అందించిన వాళ్లమవుతామని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి అద్దెల్లి రవీందర్ మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి వంగిటి ప్రతాపరెడ్డి నర్సింగారావు రాజశేఖర్ రెడ్డి 0 జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి సిఐ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భవిత కళాశాల విద్యార్థులకు భవిష్యత్తులో బంగారు బాట

- కరస్పాండెంట్ బాలరాజు




**సదాశివపేట, జూన్ 17 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు భవిత యాజమాన్యం అధ్యాపకుల తరపున సాధారంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సోమవారం వెలువడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ప్రథమ సంవత్సర విద్యార్థులను బహుమతులు అందజేశారు. ఎంపీసీ వరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు పట్టణ మొదటి ర్యాంక్ 466/470 బైపీసీ, జువేరియా ఆఫ్రిన్ పట్టణ మొదటి ర్యాంక్ 432/440 సీఈసీలు బి వర్ష 488/500, రాష్ట్రస్థాయి ఆరో ర్యాంక్ పట్టణ రెండో ర్యాంక్ అంతేకాకుండా 30 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ భవిత పై నమ్మకంతో కళాశాలలో ప్రవేశం పొందేలా చేసిన భవిత ప్రథమ సంవత్సరం పోషక మహాశయులకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిత కళాశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో బంగారు బాట లో పయనిస్తున్నారన్నారు. ఇంటర్నెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు రవి, వీరన్న చారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మూడు దఫాలుగా రైతు భరోసా అందించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడదే
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**జిన్నారం, జూన్ 17 (సిరిన్యూస్) :** జిన్నారం మండలం మాదారం గ్రామంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులతో ప్రత్యక్ష సంభాషణ సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథి మెదక్ ఎంపి.రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అతి తక్కువకే ఎరువులను అందించామని రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల మీద చిత్తశుద్ధి లేదని ఋణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని ఏ ఒక్క రైతుకు 2లక్షల ఋణమాఫీ కాలేదు అన్నారు రైతులకు 15వేల రూపాయలు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైం దన్నారు 36,800 మందికి ప్రధానమంత్రి కిసాన్ పథకం మంజూరు చేయటం జరుగిం దని తెలిపారు.. ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి అద్దెల్లి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి నర్సింగరావు కావలి ఐలేష్ బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు..

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**నారాయణఖేడ్ జూన్ 17 (సిరి న్యూస్) :** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రైతుల పంట పెట్టుబడి సాయం కోసం వర్షాకాల పంట పెట్టుబడి కోసం నిన్న బటన్ నొక్కి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన సందర్భంగా కల్హేర్, మండల కేంద్రంలో రైతు నాయకులు రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం, అని నిరూపించడం జరిగింద న్నారు. ప్రతి రైతు ఖాతాల్లో 9రోజులపాటు పంట పెట్టుబడి సాయం జామకనున్నాయ న్నారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.9వేల కోట్ల ఇప్పటికే విడుదల చేసింద న్నారు. రైతు భరోసా డబ్బులను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని. ఈ సందర్భంగా నాయకులూ, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా డబ్బులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ కు ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రమైన కల్హేర్,లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూర్గుల పోచయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఫయ్యూమ్, మండల సీనియర్ నాయకుకు జి. దేవదాస్, మైపాల్ రెడ్డి , సత్యా గౌడ్, రవీందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సంగమే శ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, పిట్ల. శంకర్, రవీందర్, అనిల్, రైతులు పాల్గొన్నారు.

# అధిక పీజులు వసూలు చేస్తున ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా విద్యాశాఖ అధికారికి సమ స్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది, ప్రైవేట్ పాఠశాల పై అధిక ఫీజులు వసూలు చేస్తున ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి, చూసి చూడనట్లు అధికారులు నడవడిక ఉన్నది దాని మూలంగా ఫీజుల దందాని కొనసాగిస్తున్నారు తక్షణమే వాటిని నియంత్రించాలి, ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొ డుగుల పుట్టుకొస్తున్నాయి అని అన్నారు. ప్రభుత్వం నుండి విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండాలే కున్నా పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేసుకొని అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్న కూడా డిఈఓ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు రెచ్చిపోతున్నాయి అన్నారు. లక్షల రూపాయల్లో ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అను మతులు లేకుండా నడుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటిని గుర్తించి వెంటనే మూసి వేయాలి లేదంటే జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, జిల్లా కమిటీ సభ్యుడు హరీష్, పవన్, సతీష్ పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్‌కు స్వాగతం



**ఝరాసంగం జూన్ 17 సిరి న్యూస్) :** ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవంలో భాగంగా అమెరికాలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు డీసీఎంఎస్ చైర్మన్ ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.అమెరికా తిరిగి స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా, బీఆర్ఎస్ సీనియర్ నేత మెదపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎస్.కె. షోయల్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ ఎంపీపీ విజయకుమార్,మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాణికప్రభు పాటిల్, యువ నాయకులు నవీన్ పాటిల్ శివకుమార్,పోలీస్ ప్రవీణ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికే భూభారతి

- నయబ్ తహసిల్దార్ కరుణాకర్ రావు




**ఝరాసంగం జూన్ 17 సిరి న్యూస్ :** భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని నయబ్ తహసిల్దార్ కరుణాకర్ రావు రైతులకు సూచించారు. మండల పరిధిలోని కుప్పా నగర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా నయబ్ తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుంద న్నారు. భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని పరిష్క రించుకోవచ్చని తెలిపారు. రైతుల నుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిర్దవార్ రామారావు, జూనియర్ అసిస్టెంట్లు ఐజాజ్, పవన్, రెవెన్యూ సిబ్బంది లక్ష్మీనారాయణ,పం చాయతీ కార్యదర్శి స్వప్న గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్గో లాజిస్టిక్ కేంద్రం మూత



**పెద్దశంకరంపేట జూన్ 17 (సిరి న్యూస్):** మండల కేంద్రం పెద్ద శంకరంపేట బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన కార్గో లాజిస్టిక్ కేంద్రం ముచ్చటగా మూడు నెలలకే మూతప డింది. ఇతర ప్రాంతాల నుంచి పార్శిళ్లు పంపడా నికి, రావడానికి ఎంతో అనువుగా ఉన్న ఈ కేంద్రంలో లావాదేవీలు లేని కారణంగా మూసి వేశారు. దీంతో పార్శిళ్లు తెప్పించుకోవడానికి పలువురు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చగా గిట్టుబాటు కాకపోవడంతో వదిలేశారు. ఆర్టీసీ సిబ్బందిని పెట్టి కొన్నాళ్లు నడిపించిన లావాదేవీలు పడి పోవడంతో కేంద్రాన్ని ఇటీవల మూసివేశారు.

# ఎంఆర్ఎఫ్ కార్మికుల హక్కుల కోసం పోరాడాలి



- ఎంఆర్ఎఫ్ నూతన అధ్యక్షునికి సన్మానం
- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలపురం గోపాల్

**సదాశివపేట. జూన్ 17 (సిరి న్యూస్) :** కార్మిక పోరాట సమితి వ్యవస్థాపకులు ఎంఆర్ఎఫ్ కంపెనీలో 8వ సారి విజయం సాధించిన కొత్తగొల్ల శేఖర్ ను తెలంగాణ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలో ఘనంగా సన్మానించడం జరిగినది. కొత్త గొల్ల శేఖర్ ఎంఆర్ఎఫ్ కంపెనీలో చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఎరుకల సంఘం తరపున సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల పురం గోపాల్ హాజరైనారు. ఈ కార్యక్రమం మండల శాఖ అధ్యక్షులు వై సాయిలు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి మండల కోశాధి కారి మాన్నయ్య, సుభాష్ నర్సింలు, సంతోష్, రాజు, దీప్ కుమార్, రాజు, నరసింహులు, విష్ణు అనిల్. సంఘం సభ్యులు హాజరైనారు. చైర్మన్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ లో పనిచే యుచున్న కార్మికుల తరపున వాళ్ల సమస్యలు తరపున ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటానని చెప్పడం జరిగింది. వారికి రావలసిన న్యాయమైన కోరికలను సమకూర్చడంలో ముందు వరుసలో ఉంటానని హామీ ఇవ్వడం జరిగినది.

# మంచినీరు పైప్ లైన్ లీకేజీకి మరమ్మతులు

- సిరి న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు



**గుమ్మడిదల రూరల్ జూన్ 17 (సిరి న్యూస్) :** మంచినీరు పైప్ లైన్ లీకేజీ గత కొన్ని రోజులుగా వృధాగా పోతున్న మరమ్మత్తులు చేపట్టడం లేదని సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు గుమ్మడిదల మండలం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుంది కానీ త్రాగునీటి వృధాను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఎదురుగా గత కొన్ని రోజులుగా పైప్ లైన్ లీకేజీ అయ్యి మంచి నీరు వృధాగా పోతుంది ఈ విషయం గ్రామస్తులు అధికారులకు సిబ్బందిలకు తెలియజేసిన ఇంతవరకు ఎటువంటి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు ఇకనైనా అధికారులు పైప్ లైన్ లీకేజీని గుర్తించి మంచినీరు వృధా పోకుం



డా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు సిరి న్యూస్ డిజిటల్ దిన పత్రికలో జూన్ 16 నా ప్రచురించడం జరిగింది.


సిరి
తాగునీటి పైప్ లైన్ లీకేజీ
- వృథాగా పోతున్న నీరు
- పట్టించుకోని అధికారులు

అందుకు గాను గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మంచినీరు పైప్ లైన్ లీకేజ్ ని మరమ్మత్తులు చేపట్టారు సిరి న్యూస్ కథనం ద్వారా స్థానిక పంచాయతీ అధికారులు మంచినీరు పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు జరిపినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు

**నారాయణఖేడ్ జూన్ 17 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కల్హేర్, మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం మొదటి విడతా లో మంజూరైనా లబ్దిదారులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి, ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ముగ్గు వేసి మార్కెట్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణంచారీ మండలం మాజీ కో అప్షన్ సభ్యులు ఎం ఏ సర్దర్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. దేవదాస్. పాక్స్ మాజీ చైర్మన్. విర్ శెట్టి. నీటిసంగం మాజీ చైర్మన్. వెంకటరెడ్డి. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖేషగౌండ. మహేష్. జి. రఘూవిర్,కే. గంగారాం. భాషయ్య,కే.రమేష్,జి.సాయిలు.లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మోడీ 11 సంవత్సరాల వికసిత భారత్ సుపరిపాలన

**నారాయణఖేడ్ జూన్ 17 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ వికసిత్ భారత్ యొక్క అమృతకాలం సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనపై నారాయణఖేడ్ మున్సిపాలిటీ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కుమ్మరి గల్లి, నెహ్రు నగర్, రచ్చబండ కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు నాయక్, మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4 కోట్లకు పైగా ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు, 81 కోట్లకు పైగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ ఇవ్వడం జరుగుతోందన్నారు, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు 6000 వార్షిక సహాయం, ముస్లిం మహిళలకు న్యాయం దక్కేలా త్రిపుల్ తలాక్ రద్దు ,పీఎం గ్రామీణ సడక్ యోజన ద్వారా3.96 లక్షల కిలోమీటర్ల రోడ్లు , ఆదే విధంగా దేశ అభివృద్ధి కోసం అనేక పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పత్తిరి రామకృష్ణ, బీజేవైఎం నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్, పట్నం మాణిక్, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరుణ్ రాజ్ ,వెంకట్ రెడ్డి, సాయందర్, లోకేష్, సగుణకర్ ,మేకల రాజు, జ్ఞానేశ్వర్, కుమ్మరి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్, కళాశాల బస్ డ్రైవర్లకు డ్రంకన్ డ్రైవ్ టెస్టులు

- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- డ్రైవర్లకు డ్రంకెన్ టెస్ట్ చేసిన తరువాతనే విధులలోనికి అనుమతించాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్) :** పటాన్ చెర్వు పరిధిలో స్కూల్స్, కళాశాలలకు వెల్లుతున్న బస్ డ్రైవర్లకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి స్కూల్, కళాశాల యాజమాన్యాలు తమ బస్సు డ్రైవర్లను విధులలోనికి అనుమతించే ముందు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసిన తరువాతనే విధులలోనికి అనుమతించాలని అన్నారు. ఎవరైనా పోలీసుల చెక్కింగ్ లో పట్టుబడినట్లైతే డ్రైవర్ తో పాటు విధ్యాసంస్థల యాజమాన్యాలపై చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవు అన్నారు.

# ముక్కుపిండి కరెంటు బిల్లు వసూల్





**హత్నూర, జూన్ 17 (సిరి న్యూస్) :**బిల్లు కట్టకపోతే కరెంటు కట్, ఒక నెల కరెంటు బిల్లు బకాయి ఉండి కట్టక పోయేసరికి విద్యుత్ మీటర్ వద్ద విద్యుత్ అధికారులు విద్యుత్ తీగలను తొలగించి కరెంటు కట్ చేశారు. ఇలా ముక్కు పిండి కరెంటు అధికారులు బిల్లు వసూల్ చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామం ఓ చిరు వ్యాపారుడు కిరాణా షాప్ లో గత నెలరోజుల విద్యుత్ బిల్లు బకాయి ఉండడంవల్ల ఈ నెల కట్టకపోయేసరికి , డ్యూ డేట్ దాటకముందే , మీటర్ వద్ద వైర్ ను తొలగించి విద్యుత్ సరఫరా నిలిపి వేశారని . ప్రతి నెల విద్యుత్ బిల్లు డేట్ కన్న ముందు కడుతున్నానని, ఒకవేళ లేటు కట్టిన 175 రూపాయలు పెనాల్టీతో కట్టానని .ఇలా ముక్కు పిండి కరెంటు బిల్లులు వసూలు చేస్తున్నారని బాధితుడు వాపోయాడు. అంతే కాకుండా దౌల్తాబాద్ , కాసాల గ్రామంలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఉన్న వారికి ఈ నెల బిల్లులు వచ్చాయని ప్రతి నెల 30,31 రోజులకు కొట్టే కరెంట్ బిల్లు ఇ నెల 35,36 రోజులకు కొట్టారని ఇలా బిల్లు లు కొట్టడం వలన 200 యూనిట్లు దాటిందని ఇలా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన జీరో బిల్లు రాకుండా ఈనెల 200 యూనిట్లు దాటి బిల్లులు వచ్చాయని , ఈనెల బిల్లులు కట్టవలసి వచ్చిందని బాధితులు వాపోతున్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సెలింగ్ సభ్యులు



**ఆందోల్ జూన్ 17 (సిరి న్యూస్) :** నూతన కలెక్టర్ గా నియామకమైన పి ప్రవీణ్యను వర్కింగ్ జర్నలిస్ట్ వీడియో కౌన్సిలింగ్ ఇస్టేట్ ఇన్చార్జ్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఉదయం సంగారెడ్డి కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలసి పూల బోకే అందజేశారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాటికొండ వెంకటేశం, ఈశ్వర్ సంగారెడ్డి ప్రెసిడెంట్ ,లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,జగత్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శేఖర్, జనరల్ సెక్రెటరీ ఆకాష్ ,జర్నలిస్టులు సిద్ధ శ్రీనివాస్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన డీసీసీ అధ్యక్షురాలు, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్) :** రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రిని టీజీఐఐసీ చైర్ పర్సన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, నూతనంగా నియామకమైన పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాటు అనంత కిషన్ హైదరాబాద్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా మంత్రిగా, జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా చోటు దక్కించుకున్న తౌపాజి అనంత కిషన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు.



# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- **వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్) :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన మంగలి భాస్కర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ, గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర తీర్పు ఇచ్చారు. శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు. కేసు వివరాలలోనికి వెళ్లితే మాదారం గ్రామం, జిన్నారం మండల నివాసితురాలైన ఫిర్యాది మంగలి లక్ష్మి తండ్రి నారాయణ, ద్వారా తెలిసినది ఏమనగా ఫిర్యాది చెల్లెలు కొడుకైన మంగలి బాబు, నివాసం మాదారం గ్రామం, జిన్నారం మండలం. మద్యానికి బానిసై మద్యం సేవించి, ఫిర్యాది అక్క అయిన రాములమ్మను తరుచూ బుతూమాటలు తిట్టేవాడని, ఇట్టి విషయంలో రాములమ్మ కొడుకు మంగలి బాస్కర్, బాబుల మధ్య గొడవ జరిగి తేది: 19 నవంబర్ 2021 నాటి రాత్రి అందాజ 7:30 గంటల సమయంలో వారి ఇంటిలోనే నిందితుడు బాస్కర్, బాబు ను మద్యం సీసాతో గొంతు, కడుపులో పొడిచి చంపాడని చట్ట రిత్యా తగు చర్య తీసుకోవలసిందిగా బొల్లారం పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఓ జి.ప్రశాంత్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుని వివరాలు మంగలి భాస్కర్, మాదారం గ్రామం, జిన్నారం మండలం, సంగారెడ్డి జిల్లా, నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి యస్.హెచ్.ఓ. జి.ప్రశాంత్ ఇన్స్పెక్టర్, ఇన్వెస్టిగేషన్ అధికారి, ప్రస్తుత యస్.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి ఇన్స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ అశోక్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, హెడ్.కానిస్టేబుల్, సత్యనారాయణ ఎస్ఐను ఎస్పీ అభినందించారు.

# బదిలీపై వెళుతున్న చైతన్య సీనియర్ అసిస్టెంట్‌కు సన్మానం



- **సన్మానించి వీడ్కోలు పలికిన, అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17 (సిరి న్యూస్) :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశనికి హాజరైన అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ బదిలీ పై వెళుతున్న చైతన్య సీనియర్ అసిస్టెంట్ ను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, సుదీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా అంచలంచలుగా ఎదుగుతూ.. సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని, పదోన్నతితో భాద్యత మరింత పెరుగుతుందని గుర్తు చేస్తూ.. బదిలీ పై వెళుతున్న సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో కూడా ఇదే విధంగా ఉత్తమ సేవలను అందించాలని కొరకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీసు సూపరిటెండెంట్స్ అశోక్, వెంకటేశం, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మున్సిపల్ కమీషనర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 9,10 వ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మురికి కాల్వలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పిచ్చి మొక్కలను ముళ్ల పొదలు, తొలగించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



- చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలి
- సర్పంచులు లేకే గ్రామాల్లో ఈ దుస్థితి
- స్పెషల్ ఆఫీసర్ల జాడ ఎక్కడ
- వెంటనే స్థానిక ఎన్నికల నోటి ఫికేషన్ విడుదల చేయాలి
- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ డిమాండ్

**కౌడిపల్లి, జూన్ 17( సిరి న్యూస్) :** గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గ్రామాల్లో సర్పంచులు లేక అభివృద్ధి కుంటి పడిందని గ్రామాల్లో చెత్త సేకరణ నిలిపివేయడంతో ఎక్కడికక్కడ పేరుకుపోయి గ్రామాలన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ తో గ్రామాల్లో నిలిచిన చెత్త గురించి ఎంపీడీవోతో చర్చించారు. వెంటనే ట్రాక్టర్ను పునరుద్ధరించి చేత్త సేకరణ చేపట్టాలని అన్నారు . దీంతో ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ లో బడ్జెట్ లేనందుని గ్రామాల్లో చేత్త ట్రాక్టర్లు నిలిచాయని అన్నారు. ఇప్పటి దాకా పంచాయతీ కార్యదర్శుల శక్తి మేరకు ప్రయత్నించారని ఇక వారితో సైతం సాధ్యపడదని తేల్చి చెప్పారు. దీంతో రామా గౌడ్ త్వరలో గ్రామాల్లో పేర్కొన్న చేత్త టాక్టర్ ద్వారా తొలగించుకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. అనంతరం రామా గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ టాక్టర్ ,ట్యాంకర్, ట్రాలీనీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి గ్రామాల్లో పరిశుభ్రత పారిశుద్ధానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు . గడచిన పదేళ్లలో గ్రామాలలలో నీటి ఎద్దడి ,పారిశుద్ధం ,కరెంటు సమస్యలు గ్రామాల్లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించబడ్డాయి అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని విస్మరించిందని గ్రామాల్లో సమస్యలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతవారం 15 రోజుల నుండి చెత్త ట్రాక్టర్లు రాక గ్రామాల్లో చెత్త పోరు పేరుకుపోయిందని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ చెత్త పేరుకు పోతే గ్రామాల్లో విష జ్వరాలతో పాటు డెంగ్యూ తదితర రోగాలు ప్రబలించే ఆస్కారం ఉందన్నారు .సర్పంచ్ కాలం మూసి సంవత్సరం పైన గడుస్తున్న ఇప్పటివరకు స్థానిక ఎన్నికలు జరపకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు .వెంటనే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని రామా గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్లా, బిఆర్ఎస్ నాయకులు యాదుల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లిలో అక్రమ ఇసుక నిల్వలు సీజ్

- రెవెన్యూ అధికారుల మెరుపుదాడి
- ఆర్ ఐ నాగరాజు



**tపాపన్నపేట, జూన్ 17 (సిరి న్యూస్) :** ఆరేపల్లిలో అక్రమ ఇసుక దందాకు రెవెన్యూ అధికారులు గట్టి షాకిచ్చారు. మంజీరా నది నుండి అక్రమంగా తరలించి నిల్వ ఉంచిన భారీ ఇసుక కుప్పలను మంగళ వారం నాడు సీజ్ చేశారు. ఈ మెరుపుదాడితో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారికి గట్టి హెచ్చరిక పంపారు. వివరాల్లోకి వెళ్తే, గ్రామ శివారులోని మంజీరా నది నుండి కొందరు అక్రమంగా ఇసుకను తరలించి, గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై తక్షణమే స్పందించిన ఆర్ఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి ఇసుక నిలువ ఉంచిన ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. పంట పొలాల వద్ద పరిశీలించగా, సుమారు 25 నుండి 30 ట్రాక్టర్ల లోడ్లకు సరిపడా ఇసుక అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఈ ఇసుక కుప్పలను సీజ్ చేసిన అధికారులు, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ నాగరాజు హెచ్చరించారు.

# భూభారతి విజయవంతం



**కొల్చారం జూన్ 18 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారం లో నిర్వహించిన భూభారతి కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించినట్లు శ్రీనివాస్ చారి వెల్లడించారు మంగళవారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 180 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ సంస్థలు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్



**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మండలం మరియు పట్టణంలో గల కల్వకుంట దారిలో గల శ్రీ సాయి కమ్యూనికేషన్ మీ సేవ సెంటర్ మరియు బాపు గ్రాఫిక్స్ మీ సేవ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుంట చూడాలి. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వసులు చేయాలి.అధిక ధరలు వసులు చేస్తే మీ సేవ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు బుక్ చేసి మీ సేవ ను సిజ్ చేయడం జరిగుతుంది. అని, సంగారెడ్డి తహసీల్దార్ బి. జయరాం నాయక్ తెలిపారు. మరియు అలాగే ప్రజలకు మరియు ప్రభుత్వంనికి వారాదులుగా ఉండాలి.మీ సేవ నిర్వహకులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంకేతిక విభాగం ఉదయ్ ,మండల గీ ర్ధవర్ ప్రవీణ్ రెడ్డి , మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# క్రీడ పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

**నర్సాపూర్ మే 17 (సిరి న్యూస్) :** క్రీడ పాఠశాలలో విద్యార్థులను ఎంపిక చేయుటకు తెలంగాణ ప్రభుత్వం 4 వ తరగతి విద్యార్థులకు స్పోర్ట్ అథారిటీ సెలెక్షన్ కమిటీ మండల ,జిల్లా స్థాయిలో ఈ నెల 18 తేదీ నుంచి ఎంపిక జరగనుంది కావున మండల స్థాయిలో 18 ,19 తేదీలో ఎంపిక జరుగుతుందని నర్సాపూర్ మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 18 తేదీన ఎంపిక జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా హకిం పేట,కరీంనగర్, ఆదిలాబాద్ పాటశాల ఎంపిక జరుగుతుందని ఎం ఇ ఓ తారాసింగ్ తెలిపారు. ఈ ఎంపికకు విద్యార్థులు 3 వ తరగతి పూర్తి చేసి ఉండాలి,మరియు విద్యార్థుల ఆన్లైన్ లో దరఖాస్తు చేసి ఉండాలి. మండలం లో ఉన్న విద్యార్థులు బుధవారం నుండి ప్రభుత్వం జూనియర్ కళాశాల మైదానంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఎంపిక జరుగుతుందని ప్రభుత్వ పాఠశాల నర్సాపూర్ఉపాధ్యాయుడు ఆంజనేయులు, పి ఇటి టీచర్లు నిర్వహిస్తారు అని తారాసింగ్ తెలిపారు.

# అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్లే

- దుర్గభవాని ఉత్సవాలలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్



**చేగుంట, జూన్ 17 (సిరి న్యూస్) :** అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, చేగుంట మండల పరిధిలోని చందాయిపేట్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్య రాజు అన్నారు,గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాభవాని ఉత్సవాల్లో పాలొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమ్మ వారికీ వడిబియ్యం పోసారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంట పండి, ప్రజలు సుఖ సంతోషాలతో, ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు అనంతరం ,ఉత్సవ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.